# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 120 | శుక్రవారం 02, జనవరి 2026 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## హైదరాబాద్‌లో భారీగా డ్రంకెన్ డ్రైవ్

**2,731 మందిపై కేసులు నమోదు**
**గత ఏడాది 2,873 కేసులు నమోదు**
**స్వల్పంగా తగ్గాయని చెబుతున్న పోలీస్ శాఖ**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
హైదరాబాద్ నగరంలో 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు మూడు కమిషనరేట్ల పరిధిలో (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను తీవ్రంగా చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 ఉదయం 6 గంటల వరకు జరిగిన ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 2,731 మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. గత ఏడాది (2025)లో 2,873 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు, ఇది ఈ ఏడాది 5% తగ్గుదలను సూచిస్తుంది. ఈ తనిఖీల కోసం సుమారు 1,000 మంది ..మిగతా 3లో



## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

3 రోజుల్లో రూ. 1000 కోట్ల లిక్కర్ విక్రయాలు
తెలంగాణలో గణనీయంగా ఆల్కహాల్ అమ్మకం
ఈ ఏడాది మొత్తం అమ్మకాలు 5,100 కోట్లు
నగరం మొత్తం విస్తరించిన వేడుకలు
ఎక్సైజ్ శాఖ అనుమతుల్లో వెసులుబాటు

02

దేశం అందరిదీ.. కులమతాలకు
## అతీతంగా ఉండాలి

**సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు**
**దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు**
**భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు**
**డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు**

03



మూసేసే పరిస్థితి నుంచి
## లాభాల్లోకి ఆర్టీసీ..
**మంత్రి పొన్నం ప్రభాకర్**



03



# కేసీఆర్‌ది జల ద్రోహమే

**తెలంగాణకు 299 టీఎంసీలకే కేసీఆర్ ఒప్పుకున్నారు**
**కేసీఆర్, హరీశ్ రావు పాలమూరు జిల్లాకు ద్రోహం చేశారు**
**బీఆర్ఎస్ మనుగడ కోసమే జలవివాదం ఎత్తుకున్నారు**
**పాలమూరు ప్రాజెక్టుకు డీపీఆర్ తీసుకోలేదు**
**నీళ్లు, నిజాలు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలో నీటిపారుదల రంగంపై రాజకీయ రణరంగం మరింత వేడెక్కింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు (కేసీఆర్)పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవలి రోజుల్లో కేసీఆర్ మళ్లీ జలవివాదాలను రెచ్చగొట్టి, తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వైషమ్యాలు సృష్టించి, తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజాభవన్‌లో నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'నీళ్లునిజాలు' అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌ను శాసనసభలో చర్చకు ఆహ్వానించారు.

**తెలంగాణ ఉద్యమం నీళ్ల హక్కుల కోసమే**
తెలంగాణ ఉద్యమం ప్రధానంగా ..మిగతా 3లో

## తెలంగాణ వెనకబడుతోంది

కాంగ్రెస్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోంది
ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయడం లేదు
క్యాలెండర్లు మారుతున్నాయి.. జనాలకు ఉపయోగం లేదు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ భవన్‌లో జరిగిన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామా రావు (కేటీఆర్) 2026 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, ఆయన తెలంగాణ ప్రజలకు మరియు భారతదేశంలోని సమస్త ప్రజలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 1, 2026న జరిగింది, ఇది కొత్త సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది. కేటీఆర్ తన ప్రసంగంలో భావోద్వేగభరితంగా మాట్లాడుతూ, ..మిగతా 2లో



## పాలమూరుకు బీఆర్ఎస్ ద్రోహం

**27 వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు**
**ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఇంకా 80 వేల కోట్లు అవసరం**
**ప్రాజెక్టు అంచనా వ్యయాలు భారీగా పెంచుతూ వెళ్లారు**
**అనుమతులు లేకపోవడం వల్లే జాప్యం జరుగుతోంది**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**
తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సుమారు రూ.80 వేల కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టుపై గత భారత రాష్ట్రసమితి (BRS) ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, ఒక్క ఎకరా సాగుభూమికి కూడా నీరు అందజేయలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా, తెలంగాణ అసెంబ్లీలో ..మిగతా 2లో



## అందుబాటులోకి వందే భారత్ స్లీపర్ రైలు



**హౌరా నుంచి గువాహటి మధ్య తొలి రైలు**
**మరో 15 రోజుల్లో తేదీని ప్రారంభం కానున్న రైల్లు**
**సాధారణ రైలు ప్రయాణం కంటే తక్కువ ధరలోనే**
**రాత్రి ప్రయాణానికి అనువుగా రూపకల్పన**

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**
సుదూర ప్రయాణాలు చేసే రైలు ప్రయాణికులకు ఇది నిజంగా శుభవార్తే. భారతీయ రైల్వేలు త్వరలోనే 'వందే భారత్ స్లీపర్' రైల్లను ప్రవేశపెట్టనుంది, ఇది మధ్యతరగతి ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన మరియు సరసమైన ఎంపికగా మారనుంది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ జనవరి 1, 2026న (గురువారం) విలేకరుల సమావేశంలో కీలక ప్రకటనలు చేశారు. మొదటి వందే భారత్ స్లీపర్ రైలు కోల్‌కతా (హౌరా) నుంచి గువాహటి మధ్య అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు. ఈ రైలు ప్రారంభోత్సవాన్ని ..మిగతా 3లో

## కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే



**సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శ**
**తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం సంస్కారహీనమని ఫైర్**
**కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారనడం పచ్చి అబద్ధమన్న హరీశ్**
**గోదావరి జలాలను ఏపీకి దోచిపెట్టేందుకే రహస్య కమిటీ వేశారని ఆరోపణ**
**పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు తేలేకపోయారని తీవ్రస్థాయిలో ధ్వజం**

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఆయనేనని ఘాటుగా విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నదీ జలాల పంపకాలు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బచావత్, ..మిగతా 2లో

# కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

**మొదటిపేజీ తరువాయి**



బ్రిజేష్‌ట్రిబ్యునళ్ల మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు.

ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నీళ్లునిజాలు కార్యక్రమంలో కేసీఆర్, హరీశ్ రావులపై తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ తెలంగాణకు ఎంత మేలు చేశారో, కృష్ణా జలాల పునఃపంపిణీ సాధించి అంతే మేలు చేశారని, ఆయనను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడమా?**

సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించబోమని చెబుతూనే, మరోవైపు ఆయనను ముంబై ఉగ్రవాది కసబ్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి సంస్కారహీనతకు నిదర్శనమని హరీశ్ రావు మండిపడ్డారు. "ప్రాణాలకు తెగించి, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించిన మహనీయుడు కేసీఆర్. అలాంటి వ్యక్తిని కసబ్‌తో పోల్చిన మీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం తెలుసా? మీకు తెలిసిందల్లా అనాగరిక భాష, అసభ్య పదజాలం, బూతు ప్రసంగాలే" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కేసీఆర్‌ను, తనను ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని వ్యాఖ్యలు చేస్తూనే, మర్యాద పాటిస్తానని సుద్దులు చెప్పడం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. "ఆవు తోలు కప్పుకున్న తోడేలు మీరు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జలవివాదాలపై అబద్ధాల ప్రచారం**

కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని, అది పచ్చి అబద్ధమని హరీశ్ రావు కొట్టిపారేశారు. "కేసీఆర్ గారు 299 టీఎంసీలకు ఒప్పుకుంటే, రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే 811 టీఎంసీలను పునఃపంపిణీ చేయాలని కేంద్రానికి ఎందుకు లేఖ రాశారు? ఆనాడు మొత్తం నీటిలో 69 శాతం వాటా తెలంగాణకు దక్కాలని కేసీఆర్ డిమాండ్ చేసిన విషయం మీకు తెలియదా?" అని ప్రశ్నించారు.

కేంద్రం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లారని, బ్రిజేష్ ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు 50:50 నిష్పత్తిలో నీటి పంపిణీ జరపాలని 28 లేఖలు రాసి, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కేంద్రాన్ని నిలదీసిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. సెక్షన్ 3 ద్వారా కృష్ణా జలాల పునఃపంపిణీ చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడంతోనే సుప్రీంకోర్టు నుంచి కేసు వెనక్కి తీసుకున్న నిజాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని నిలదీశారు. ఈ మేరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశపు మినిట్స్‌ను ప్రదర్శిస్తూ, వాటిని చదువుకోవాలని రేవంత్‌కు సవాల్ విసిరారు.

**రహస్య కమిటీపై సూటి సమాధానమేది?**

పోలవరం, నల్లమలసాగర్ విషయంలో తాను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, రేవంత్ రెడ్డి డొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. "గోదావరి బేసిన్‌పై సుప్రీంకోర్టులో పోరాడుతామని చెబుతూనే, ఢిల్లీలో రహస్యంగా కమిటీ ఎందుకు వేశారు? ఆ విషయాన్ని ప్రజల నుంచి ఎందుకు దాచిపెట్టారు? కమిటీ వేయడమంటేనే ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి తలుపులు బార్లా తెరవడం" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

**అజ్ఞానంతో మాట్లాడుతున్నారు**

అన్ని నదుల నీళ్లు జూరాలకే వస్తాయని, కొత్తగా శ్రీశైలంకు వచ్చేదేముందని సీఎం మాట్లాడటం ఆయన అజ్ఞానానికి పరాకాష్ఠ అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "తుంగభద్ర అనే నది ఉందని మీకు తెలుసా? దాని ద్వారా ఏటా 450600 టీఎంసీల నీరు శ్రీశైలంకు వస్తుందనే కనీస అవగాహన కూడా లేదా?" అని ప్రశ్నించారు. ఈ ఏడాది జూరాలపై ఆధారపడ్డ ప్రాజెక్టుల కింద 5.50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పంట విరామం ప్రకటించి, శ్రీశైలంపై ఆధారపడ్డ కల్వకుర్తికి 2.80 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

**పాలమూరు ప్రాజెక్టుకు ద్రోహం**

పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై ఎన్జీటీలో కేసులు వేయించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం 90 టీఎంసీలకు డీపీఆర్ పంపి 7 అనుమతులు తెచ్చింది. మీరు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల ఒక నెలలో ఒక్క అనుమతి తేలేకపోయారు. పైగా డీపీఆర్‌ను వెనక్కి వచ్చేలా చేశారు. ఇదేనా మీ సమర్థత?" అని నిలదీశారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**వలిగొండ జనవరి 01(ప్రజాస్వరం):**

వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన పల్లె ఎల్లమ్మ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు, చాలా నిరుపేద కుటుంబం కావడంతో గురువారం వారి కుటుంబ సభ్యులకి ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతాళ్లగూడెం సర్పంచ్ జంగమ్మ లింగస్వామి, మాజీ ఎంపీటీసీ మోటే నరసింహ, వీరమల్ల బాలేశ్వర్, పాండు, రాములు, వీరమల్లయ్య, నరసింహ, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మరకత శివాలయాన్ని పోటెత్తిన భక్తులు

**శంకర్‌పల్లి జనవరి 01(ప్రజాస్వరం)**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దపు శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నూతన సంవత్సరం వేళ గురువారం సుమారు 25 వేల మంది భక్తులు హాజరై, క్యూలైన్లో నిల్చుని, స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు పూర్తిగా అభిషేకాలు రద్దు చేశారు. ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్, వీరేష్‌లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. న్యూ ఇయర్ రోజున ఆలయాలను దర్శిస్తే అన్ని శుభాలు జరుగుతాయని, భక్తుల నమ్మకం అని ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్ తెలియజేశారు. దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు మీడియాతో చెప్పారు. ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐలు శ్రీనివాస్ గౌడ్, వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు జనార్ధన్, హనుమంతు తదితరులు ఉన్నారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ ద్రోహం

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం జరగనున్న నీటి వాటాలు ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చకు ముందుగా, 'నీళ్లునిజాలు' అనే అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.

ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని సచివాలయంలో జరిగింది, ఇందులో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మరియు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ తన ప్రెజెంటేషన్‌లో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు వివరాలతో పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతర సంబంధిత పథకాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు కృష్ణా నది నీటి వాటాలు మరియు రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలతో ముడిపడి ఉన్నాయని, మరియు తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు.

మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ, "పాలమూరు ప్రాజెక్టు కోసం గత BRS ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80 వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం (కాంగ్రెస్ ప్రభుత్వం) వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కానీ ప్రతిపక్షం (BRS) మా ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని దుష్ప్రచారం చేస్తోంది" అని తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు ఇనిషియల్ ఎస్టిమేట్ రూ.35 వేల కోట్లుగా ఉండగా, తర్వాత డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (DPR) ప్రకారం రూ.55 వేల కోట్లకు పెరిగిందని, మరియు ప్రస్తుత ధరల ప్రకారం రూ.70 వేల కోట్లు దాటవచ్చని కూడా కొన్ని రిపోర్టులు సూచిస్తున్నాయి.

పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణలోని మహబూబ్‌నగర్ (పాలమూరు) మరియు రంగారెడ్డి జిల్లాలకు నీటిని అందించేందుకు రూపొందించబడింది, మరియు ఇది కృష్ణా నది నుంచి నీటిని ఎత్తిపోసి సరఫరా చేసే పథకం. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం, మరియు ఇది తెలంగాణలోని ఎడారి ప్రాంతాల అభివృద్ధికి కీలకమైంది. BRS ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 2015లో ప్రారంభించినప్పటికీ, నీటి వాటాలు, స్టాట్యూటరీ అనుమతులు లేకపోవడం వల్ల పురోగతి లేదని ఉత్తమ్ ఆరోపించారు. ఈ ప్రెజెంటేషన్ మరియు మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలు తెలంగాణలో నీటి వివాదాలు మరియు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచాయి. BRS నాయకులు ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ, తమ ప్రభుత్వం ప్రాజెక్టును 90% పూర్తి చేసిందని వాదిస్తున్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు దాన్ని పూర్తి చేసి, ప్రజలకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని మంత్రి ఉత్తమ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చర్చ అసెంబ్లీలో జరిగిన తర్వాత మరిన్ని వివరాలు వెలుగులోకి రావచ్చు, మరియు ఇది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన అంశంగా మారనుంది.




# తెలంగాణ వెనకబడుతోంది

**మొదటిపేజీ తరువాయి**

క్యాలెండర్లు మారుతున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన తెలంగాణ ప్రజల జీవితాల్లో ఎలాంటి సానుకూల మార్పులు రాలేదని తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగకుండా, తిరోగమన దిశలో ప్రయాణిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతలు చేపట్టక ముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తున్నదని స్పష్టం చేశారు.

ముఖ్యంగా, నూతన సంవత్సర పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చలి కాలంలో కూడా గంటల తరబడి, రోజుల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని ఆయన విమర్శలు గుప్పించారు. ఇది రైతులకు ఎదురవుతున్న సమస్యలను హైలైట్ చేస్తుంది, ఇది ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని సూచిస్తుంది.

తెలంగాణ ఉద్యమాన్ని స్మరించుకుంటూ, కేటీఆర్ కేంద్రంతో మరియు సమైక్యవాదులతో 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిపోయాయని ఆయన అన్నారు. ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

కేటీఆర్ మాట్లాడుతూ, జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా" అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు, లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు - 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను అభినందించారు.

అలాగే, మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను మరియు ఆడబిడ్డలను ప్రత్యేకంగా స్మరించారు. ఇది పార్టీ కార్యకర్తల డెడికేషన్‌ను హైలైట్ చేస్తుంది. 2026 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో, గెలుపులు మరియు ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమేనని కేటీఆర్ పిలుపునిచ్చారు. అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం మరియు గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు.

ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపుఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని స్పష్టం చేశారు. పోరాటం మరియు నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

కేంద్రం మరియు రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం మరియు దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా, 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ప్రసంగం బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపి, భవిష్యత్ పోరాటాలకు మార్గదర్శకంగా నిలిచింది.




# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

- **3 రోజుల్లో రూ. 1000 కోట్ల లిక్కర్ విక్రయాలు**
- **తెలంగాణలో గణనీయంగా ఆల్కహాల్ అమ్మకం**
- **ఈ ఏడాది మొత్తం అమ్మకాలు 5,100 కోట్లు**
- **నగరం మొత్తం విస్తరించిన వేడుకలు**
- **ఎక్సైజ్ శాఖ అనుమతుల్లో వెసులుబాటు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం విక్రయాలు ఏరులై పారాయి. డిసెంబర్ 2025లో మొత్తం మద్యం అమ్మకాలు రూ.5,100 కోట్లకు చేరాయి. ఇది ఎక్సైజ్ విభాగం లక్ష్యం రూ.4,500 కోట్లను మించి సాధించిన మొదటి సందర్భం. గత ఏడాదిలో రూ.4,300 కోట్లతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల నమోదైంది. నూతన సంవత్సర వేడుకలు, పండుగలు, యువతలో పెరిగిన వినియోగం వల్ల ఈ పెరుగుదల జరిగింది. ముఖ్యంగా డిసెంబర్ 25 నుంచి 31 వరకు రూ.1,350 కోట్ల విలువైన మద్యం విక్రయమైంది.

**పీక్ మూడు రోజుల విక్రయాల వివరాలు**

డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయికి చేరాయి. మొత్తం మూడు రోజుల్లో దాదాపు రూ.1,000 కోట్ల విలువైన మద్యం విక్రయమైంది. ఇందులో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీరు ఉన్నాయి. రోజువారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

*డిసెంబర్ 29*: రూ.280 కోట్ల విలువైన మద్యం విక్రయాలు. ఇది స్టాక్ పరంగా రూ.315 కోట్ల వరకు ఉండవచ్చు.

*డిసెంబర్ 30*: రూ.375 కోట్లు. ఇది 2025లో అత్యధిక ఒకే రోజు విక్రయాలు.

*డిసెంబర్ 31*: రూ.330 కోట్లు. నూతన సంవత్సర రాత్రి వేడుకల వల్ల ఈ పెరుగుదల కనిపించింది.

హైదరాబాద్‌లో మాత్రమే డిసెంబర్ 31న రూ.1,100 కోట్లకు చేరినట్లు ప్రాథమిక అంచనాలు. హోటళ్లు, పబ్‌లు, రెస్టారెంట్లు, వ్యక్తిగత పార్టీలలో మద్యం వినియోగం అధికంగా ఉంది.

**మద్యం రకాలు మరియు ట్రెండ్స్**

2025లో స్పిరిట్స్ (విస్కీ, బ్రాండీ, రమ్, వోడ్కా, జిన్ (బ్రీజర్స్) విక్రయాలు బీరును మించిపోయాయి. గతంలో బీరు వినియోగంలో భారత దేశానికి ముందుండే తెలంగాణలో ఈ మార్పు గమనార్హం. బీరు విక్రయాలు 2024తో పోలిస్తే తగ్గాయి. నవంబర్ 2025లో 3.29% తగ్గుదల నమోదైంది. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 57 లక్షల కేసుల నుంచి 35 లక్షల కేసులకు తగ్గింది. మే 2025లో 8 లక్షల కేసుల తగ్గుదల. ధరల పెరుగుదల (650 ml బీరు బాటిల్ రూ.150 నుంచి రూ.180కి) మరియు డిసెంబర్‌లో చలి వాతావరణం వల్ల బీరు వినియోగం తగ్గింది. యువతలో మద్యం వినియోగం పెరిగింది. కొత్త లైసెన్స్‌డ్ షాప్స్, మల్టీబ్రాండ్ ప్రొడక్ట్స్, విభిన్న ఫ్లేవర్లు ఈ పెరుగుదలకు కారణాలు.

**ప్రభుత్వ ఆదాయం మరియు చర్యలు**

మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం వచ్చింది. మూడు రోజుల్లోనే వందల కోట్ల రూపాయల పన్ను రూపంలో లభించింది. 2025లో మూడు క్వార్టర్లలో రూ.30,000 కోట్లు సాధించిన ఎక్సైజ్ విభాగం చివరి క్వార్టర్‌లో రూ.10,000 కోట్ల లక్ష్యం పెట్టుకుంది. బోనాలు, దసరా, నూతన సంవత్సరం వంటి పండుగల్లో మద్యం వినియోగం పీక్‌కు చేరుతుంది. ఎక్సైజ్ అధికారులు డిసెంబర్ చివరి వారంలో సర్ప్రైజ్ తనిఖీలు చేపట్టారు. స్టాక్‌లు పరిశీలించి, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (NDPL) విక్రయాలు, MRP ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకున్నారు. వేడుకలు విస్తరించడం, లిక్కర్ అవుట్‌లెట్లలో పెరిగిన ఫుట్‌ఫాల్ వల్ల ఈ రికార్డు సాధ్యమైంది.

ఈ రికార్డు అమ్మకాలు ప్రజల వినోద ధోరణి, వినియోగ ట్రెండ్స్‌ను ప్రతిబింబిస్తున్నాయి. అయితే మద్యం వినియోగం పెరుగుదలపై ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# అందుబాటులోకి వందే భారత్ స్లీపర్ రైలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు, మరియు ఇది రాబోయే 1520 రోజుల్లోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ విషయాన్ని తెలియజేసినట్లు, మరియు 23 రోజుల్లో ఖచ్చితమైన తేదీలను ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ రైలు ప్రత్యేకత ఏమిటంటే, దాని టికెట్ ధరలు సమాన దూరంలోని విమాన ప్రయాణ ధరల కంటే చాలా తక్కువగా ఉండనున్నాయి. ప్రస్తుతం కోల్‌కతాగువాహటి మధ్య విమాన ప్రయాణానికి రూ.6,000 నుంచి రూ.8,000 వరకు ఖర్చవుతుందని మంత్రి వైష్ణవ్ పేర్కొన్నారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైల్లో 3AC (తృతీయ శ్రేణి ఏసీ) టికెట్ ధర సుమారు రూ.2,300 (ఆహారంతో సహా), 2AC ధర సుమారు రూ.3,000, మరియు 1AC ధర సుమారు రూ.3,600గా ఉండవచ్చని ఆయన అంచనా వేశారు. ఈ ధరలను మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ రూట్ దూరం సుమారు 1,500 కిలోమీటర్లు, మరియు ఇది రాత్రి ప్రయాణానికి అనువైనదిగా రూపొందించబడింది, దీనివల్ల ప్రయాణికులు సమయాన్ని మరియు డబ్బును ఆదా చేసుకోవచ్చు.

ఈ సంవత్సరం అస్సాం మరియు పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రకటన రాజకీయ ప్రాధాన్యతను కూడా సంతరించుకుంది, ఎందుకంటే ఈ రూట్ ఆ రెండు రాష్ట్రాలను కలుపుతుంది. మరోవైపు, ఏటీఎఫ్ (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్) ధరలు తగ్గినప్పటికీ, ఎల్‌పీజీ (లిక్విడ్ పెట్రోలియం గ్యాస్) ధరలు పెరిగినట్లు కూడా వార్తల్లో ప్రస్తావన ఉంది, కానీ ఇది రైలు ప్రకటనతో సంబంధం లేకుండా మరో అంశం.

వందే భారత్ స్లీపర్ రైలు టెక్నికల్ ఫీచర్లు కూడా ఆకట్టుకుంటాయి. ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని సాధించగలదు, మరియు ఇటీవల రాజస్థాన్‌లోని కోటా నుంచి మధ్యప్రదేశ్‌లోని నాగ్దా మధ్య రైల్వే సేఫ్టీ కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో జరిగిన ట్రయల్ రన్‌లో ఈ వేగాన్ని నమోదు చేసింది. రైలు వేగంగా ప్రయాణిస్తున్నప్పుడు కూడా స్థిరత్వాన్ని చూపేలా డిజైన్ చేయబడింది - మంత్రి వైష్ణవ్ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వీడియోలో, గాజు గ్లాసుల్లో నీరు నింపి ఒకదానిపై ఒకటి పెట్టినప్పుడు కూడా ఏమాత్రం కదలకపోవడాన్ని చూపించారు.

ఈ రైల్లో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి, ఇందులో ఆకర్షణీయమైన ఏసీ స్లీపర్ బెర్తులు (1AC, 2AC, 3AC), అధునాతన సస్పెన్షన్ సిస్టమ్ (ప్రయాణికులకు మరింత సౌకర్యం), ఆధునిక మరుగుదొడ్లు (బయోటాయిలెట్స్), అగ్ని గుర్తింపు వ్యవస్థలు, సీసీటీవీ కెమెరాలు, మరియు ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయి. ఇది రాత్రి ప్రయాణానికి ప్రత్యేకంగా రూపొందించబడినది కాబట్టి, ప్రయాణికులు సౌకర్యవంతంగా నిద్రపోయి మరుసటి రోజు గమ్యస్థానానికి చేరుకోవచ్చు.

మొత్తంగా, ఈ వందే భారత్ స్లీపర్ రైలు ప్రవేశపెట్టడం భారతీయ రైల్వేల అభివృద్ధిలో మరో మైలురాయి, మరియు ఇది సుదూర ప్రయాణికులకు విమానాలకు ప్రత్యామ్నాయంగా మారనుంది. భవిష్యత్తులో మరిన్ని రూట్లలో ఇలాంటి రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి, దీనివల్ల రైల్వేలు మరింత ఆధునికమవుతాయి.



# హైదరాబాద్‌లో భారీగా డ్రంకెన్ డ్రైవ్

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు సిబ్బందిని 217 జంక్షన్లలో మోహరించారు, అదనంగా 7 ప్లటూన్లను కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్‌లో 55 స్పెషల్ టీమ్‌లు పని చేశాయి.

**కమిషనరేట్ల వారీగా కేసుల వివరాలు**

*హైదరాబాద్ కమిషనరేట్*: ఇక్కడ 1,198 మందిపై కేసులు నమోదు అయ్యాయి. గత ఏడాది 1,415 కేసులతో పోలిస్తే తగ్గుదల కనిపించింది. ప్రధాన హాట్‌స్పాట్లు: డీసీపీ3 పరిధిలో 490 కేసులు (మలక్‌పేట్‌లో 125, సంతోష్‌నగర్‌లో 63), డీసీపీ1 పరిధిలో 392 కేసులు (ఎస్.ఆర్.నగర్‌లో 111), డీసీపీ2 పరిధిలో 316 కేసులు (చిల్కల్‌గూడలో 56). మారెడ్‌పల్లి, బౌవెన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ స్టేషన్లలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

సైబరాబాద్ కమిషనరేట్*: 928 మంది పట్టుబడ్డారు. ఇందులో టూవీలర్లు 695, ఫోర్‌వీలర్లు 199 కేసులు. 419 మంది బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ (BAC) 100 mg/100 ml పైన ఉంది, 5 మంది 500 mg/100 ml పైన. ప్రధాన ప్రాంతాలు: మియాపూర్, ఆర్‌సీ పురం, రైదుర్గం, గచిబౌలి, కూకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ.

*రాచకొండ కమిషనరేట్*: 605 మందిపై కేసులు. ట్రాఫిక్ జోన్1లో 316 కేసులు (మల్కాజ్‌గిరి డివిజన్‌లో 260, ఉప్పల్‌లో 126), ట్రాఫిక్ జోన్2లో 289 కేసులు (ఎల్.బీ.నగర్ డివిజన్‌లో 238, ఎల్.బీ.నగర్ ట్రాఫిక్ స్టేషన్‌లో 123). వయస్సు వారీగా: 2130 ఏళ్ల మధ్య 255 మంది, 3140 మధ్య 181 మంది. BAC లెవల్స్: 51100 mg/100 mlలో 262 మంది, 101150 mg/100 mlలో 141 మంది, గరిష్ఠంగా 550 mg/100 ml వరకు. టూవీలర్లు 511 కేసులు, అందరూ పురుషులే.

**శిక్షలు మరియు ఇతర వివరాలు**

పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీనం చేసుకుని, మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం సస్పెన్షన్‌కు పంపారు. ఈ తనిఖీల మధ్యలో రెండు మరణాలు సంభవించాయి: రాచకొండ పరిధిలో కారు లారీని ఢీకొని ఒకరు మృతి చెంది. ముగ్గురు గాయపడ్డారు. సైబరాబాద్‌లో బొటానికల్ గార్డెన్ సమీపంలో మరొక ప్రమాదం. ఇవి నూతన సంవత్సర వేడుకలకు సంబంధం లేదని పోలీసులు తెలిపారు. పోలీసు అధికారులు ప్రజలలో అవగాహన పెరిగినట్లు చెప్పారు. అయితే మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

- **సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు**
- **దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు**
- **భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు**
- **డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు**

**డెహ్రాడూన్, (ప్రజాస్వరం):**

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు.

బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.



# కేసీఆర్‌ది జల ద్రోహమే

**మొదటిపేజీ తరువాయి**

కృష్ణా, గోదావరి నదీ జలాల హక్కుల కోసమే జరిగిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం నీటి వనరుల వినియోగంలో తీవ్ర అన్యాయానికి గురైందని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలలో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారు. అయితే తెలంగాణకు 299 టీఎంసీలు చాలవని అంగీకరిస్తూనే కేసీఆర్ సంతకం చేశారని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటాగా మారిందని రేవంత్ ఆరోపించారు.

నదీ పరివాహక ప్రాంతం (క్యాచ్‌మెంట్ ఏరియా) ప్రకారం చూస్తే కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం రావాలని, కానీ కేసీఆర్ ఆ దిశగా వాదన చేయకుండా 299 టీఎంసీలకే అంగీకరించారని విమర్శించారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పును వాయిదా వేయించడం వెనుక కూడా కేసీఆర్ చర్యలే ఉన్నాయని ఆరోపించారు. ఇప్పుడు కేఆర్ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) కేసీఆర్ అంగీకరించిన 299 టీఎంసీలనే ప్రస్తావిస్తోందని చెప్పారు.

**బీఆర్ఎస్ మనుగడ కోసం జలవివాదం రెచ్చగొట్టడం**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ వరుస ఓటములు ఎదుర్కొనడంతో పార్టీ మనుగడ కష్టతరమైందని కేసీఆర్ గుర్తించారని రేవంత్ అన్నారు. దీంతో మళ్లీ జల వివాదాలు రేపి, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వైరం సృష్టించి పార్టీని బతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒక 'అబద్ధాల సంఘం' ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై అపోహలు సృష్టిస్తున్నారని, చంద్రబాబు నాయుడు పేరు చెప్పి తెలంగాణలో పార్టీని రీవైవ్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

**అసెంబ్లీలో చర్చకు ఆహ్వానం**

జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేసీఆర్‌ను శాసనసభలో చర్చకు రమ్మని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. "మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని పిలుపునిచ్చారు. ఈ వివాదం ఇటీవలి నెలలుగా రాజకీయంగా వేడెక్కుతోంది. కేసీఆర్ పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ ఉద్యమం ప్రకటించగా, రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధమని చెబుతున్నారు. ఈ చర్చ అసెంబ్లీలో ఎలాంటి మలుపు తిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.



**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వివాదం**

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు కేసీఆర్ ప్రభుత్వం ఏడేళ్ల పాటు డీపీఆర్ సమర్పించలేదని రేవంత్ ఆరోపించారు. డీపీఆర్ లేకుండానే రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి, పంపులు, లిఫ్టుల కంపెనీలకు కమీషన్లు ఇచ్చారని చెప్పారు. పర్యావరణ అనుమతులు రాకపోవడంతో సుప్రీంకోర్టులో కేసులు వచ్చాయి. అప్పుడు ప్రాజెక్టును సాగునీటి కాకుండా తాగునీటి ప్రాజెక్టుగా (7.15 టీఎంసీలు మాత్రమే) చూపి అఫిడవిట్ ఇచ్చారని ఆరోపించారు. జూరాల నుంచి నీటి తీసుకోవాల్సిన ప్రాజెక్టును శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి తీసుకునేలా మార్చి, ఎక్కువ లిఫ్టులు పెట్టి కమీషన్లు తీసుకున్నారని విమర్శించారు. ఫలితంగా రోజుకు కేవలం 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించే ప్రాజెక్టులు పూర్తి చేసుకుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆయనకు తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉందని రేవంత్ స్పష్టం చేశారు.



# మూసేసే పరిస్థితి నుంచి లాభాల్లోకి ఆర్టీసీ..

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా భవన్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 (సడక్ సురక్ష - జీవన్ రక్ష) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 30 సంవత్సరాలకు పైగా డ్రైవింగ్ చేస్తూ ఒక్క ప్రమాదం కూడా చేయని 18 మంది ప్రమాద రహిత డ్రైవర్లకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పురస్కారాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఈడీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**రోడ్డు భద్రతకు నెల రోజుల కార్యక్రమం:**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలుగా నిర్వహించేవారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దీనికి మరింత ప్రాధాన్యం ఇచ్చి నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు కేవలం రవాణా శాఖ లేదా ఆర్టీసీకే పరిమితం కాదని.. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీస్ శాఖ, విద్యా శాఖ, ఆర్ అండ్ బీ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలవుతుందని మంత్రి తెలిపారు.

**విద్యార్థుల ద్వారా అవగాహన:**

రవాణా శాఖ విద్యార్థులకు ప్రత్యేక అప్లికేషన్ అందిస్తుందని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల వద్ద రోడ్డు నిబంధనలు పాటిస్తామని, అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయమని అఫిడవిట్ తీసుకొని ప్రభుత్వానికి సమర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు. చిన్న వయసు నుంచే పిల్లల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో కేవలం వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉండగా, కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలు జీవితాంతం బాధపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్టీసీ ఆదర్శంగా నిలవాలి:**

ప్రమాదాలను తగ్గించడంలో ఆర్టీసీ ఆదర్శంగా నిలవాలని మంత్రి పొన్నం సూచించారు. 20 వేల డ్రైవర్లు, 10 వేల బస్సులు, రోజుకు 60 లక్షల ప్రయాణికులు, 39 లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేస్తున్న ఆర్టీసీ రాష్ట్రానికి లైఫ్‌లైన్‌లా ఉందన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉచిత ప్రయాణ పథకం ద్వారా 260 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించి, రూ.8,800 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని పేర్కొన్నారు.

**జీరో ప్రమాదాల లక్ష్యం:**

ఒక కోటి కిలోమీటర్లకు ఒక ప్రమాదం జరుగుతోందని, ఆర్టీసీ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి. వాహనాల ఫిట్‌నెస్ తప్పనిసరి అని, ఫిట్‌నెస్ ఉన్న బస్సులనే రోడ్లపైకి అనుమతించాలని స్పష్టం చేశారు. నగరంలో 326 రూట్లలో కొత్త ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని, గ్రామాల్లో అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు ఇస్తే అక్కడ కూడా బస్సులు నడిపిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలలకూ ఆర్టీసీ సేవలు విస్తరించడమే లక్ష్యమన్నారు. రోడ్డు భద్రత మన జీవితంలో అంతర్భాగంగా మారాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యమంత్రి, మంత్రులందరూ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మంత్రి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి పరిస్థితి దుర్భరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**2026లో కొత్త ఆశలు:**

2026 నాటికి ఆర్టీసీ కుటుంబాలు పాత బకాయిలు తొలగించుకొని ముందుకు సాగాలని, మరింత శ్రమించి బంగారు భవిష్యత్తు సాధించాలని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ రవాణా శాఖ చేపట్టిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఆర్టీసీ ఉద్యోగులు అగ్రభాగాన నిలబడి కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు.



# ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసిన పురం మహేష్



**మనోహరాబాద్, ప్రజాస్వరం :** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డిని మనోహరాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచల ఫోరం మాజీ అధ్యక్షులు రేణు కుమార్, మండల నాయకులు సాదు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# హేమలత శేఖర్ గౌడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత పురం మహేష్

**మనోహరాబాద్ (ప్రజాస్వరం) :** జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ ను మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు రేణుకుమార్, వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ, దండుపల్లి మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, మనోహరాబాద్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, నాయకులు భిక్షపతి, నరేందర్ గౌడ్, కేసబోయిన కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిపల్లి తండాలో భోగ్బండార్ కార్యక్రమం

- **మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు**

**రామాయంపేట, ప్రజాస్వరం :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కోమటిపల్లి తండాలో గల సేవాలాల్ గుడి దుర్గామాత గుడిని మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజ్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిపల్లి తండా ఎల్లప్పుడూ ఐక్యతకు ప్రత్యేకగా నిలిచిందని అలాంటి ఐక్యతను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా యువత విద్యా క్రమశిక్షణ పై దృష్టి పెట్టాలని తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు అలాగే తండా అభివృద్ధికి ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యత తీసుకోవాలని అన్నారు సేవాలాల్ మహారాజ్ దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు రాబోయే రోజుల్లో తండా అభివృద్ధి చెందాలని అందరూ పరస్పరం సహకరించుకుంటూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తండాకు చెందిన పెద్దలు యువకులు స్థానికులు పాల్గొని మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు సేటు సక్రు నాయక్ బన్సీలాల్ నాయక్ భగవత్ శ్రీనివాస్ మాంగ్య వర్ధన్ అర్జున్ సింగ్ పూజారి జగ్గయ్య గమ్య తారా సింగ్ పాల్గొన్నారు.



# నర్సారెడ్డిని సన్మానించిన నాయకులు



**మనోహరాబాద్, ప్రజాస్వరం :** గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మనోహరాబాద్ మండలం లోని నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కలిసి నర్సారెడ్డి ని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.ఆయనను కలిసిన వారిలో మనోహరాబాద్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, కాళ్లకల్ మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం , వార్డు సభ్యులు సాయం బాబు, పురం సత్యనారాయణ , శ్రీశైలం లతో పలువురు నాయకులు ఉన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



**తూప్రాన్, ప్రజా స్వరం :** తూప్రాన్ అయ్యప్పస్వామి ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ నిర్వహించిన ఆలయ ధర్మకర్త బజారు రూపేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు భక్తులు భారీగా తరలి వచ్చారు అయ్యప్పస్వామి వైభవం అనేది శబరిమలై అయ్యప్పస్వామి యొక్క మహిమలను మరియు భక్తుల విశ్వాసాన్ని సూచిస్తుంది. అయ్యప్పస్వామి హిందూ దేవత, శివుడు మరియు విష్ణువు (మోహినీ రూపంలో) యొక్క సంయుక్త రూపంగా పరిగణించబడ్డాడు. అయ్యప్పస్వామి యొక్క ప్రధాన ఆరాధన కేంద్రం శబరిమలై, ఇక్కడ భక్తులు 18 సోపానాలు ఎక్కి స్వామి దర్శనం చేసుకుంటారు. అయ్యప్పస్వామి వైభవం గురించి కొన్ని ముఖ్యమైన అంశాలు అయ్యప్పస్వామి యొక్క జననం శివుడు మరియు మోహిని (విష్ణువు రూపం) యొక్క సంయోగం నుండి జరిగిందని పురాణాలు చెబుతున్నాయి అయ్యప్పస్వామి మహిషి అనే రక్త పిపాసి రాణిని సంహరించి, భక్తులను రక్షించాడని నమ్ముతారు. శబరిమలై అయ్యప్పస్వామి ఆరాధన కేంద్రం, ఇక్కడ భక్తులు 41 రోజుల పాటు వ్రతం పాటించి, 18 సోపానాలు ఎక్కి స్వామి దర్శనం చేసుకుంటారు అయ్యప్ప స్వామి భక్తులు 'స్వామియే శరణం అయ్యప్ప' అనే నినాదంతో స్వామిని పూజిస్తారు.

**అయ్యప్పస్వామి వైభవం గురించి మరింత తెలుసుకోవాలా?**

నూతన సంవత్సర రోజున అయ్యప్పస్వామి పూజకు భక్తులు భారీగా తరలి వచ్చారని తెలుస్తోంది. శబరిమలలో 41 రోజుల మండల పూజ వైభవంగా ముగిసింది, 30 లక్షల మందికి పైగా భక్తులు జ్యోతి స్వరూపుడిగా దర్శనమిచ్చే అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. కొత్త సంవత్సరం రోజున ప్రసిద్ధి చెందిన దేవాలయాలను సందర్శించడం చాలా మంచిదని అంటున్నారు. కొత్త సంవత్సరం మొదటి రోజున గణేశ దర్శనం చేస్తే సమస్యలు తగ్గి సరైన దారి దొరుకుతుందని విశ్వసిస్తారు. అయ్యప్పస్వామి ఆలయ గురుస్వామి శ్రీనివాస్ గౌడ్ అల్యానిర్మాణ దాత నేతి మహేష్ తదితరులు పాల్గొన్నారు పూజ అనంతరం పూజకు వచ్చిన భక్తు

# తూప్రాన్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల



**తూప్రాన్ జనవరి 1 (ప్రజాస్వరం) :** తూప్రాన్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం మున్సిపల్ ముసాయిదా ఓటర్ జాబితాలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్లికేషన్ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉదయం 10:30 గంటలకు ముసాయిదా ఓటరు జాబితాలో పబ్లికేషన్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులు ఉండగా, 20,427 మంది ఓటర్లు ఓటర్లు ఉన్నారు. మహిళలు 10,100, పురుషులు 10,327 మంది ఓటర్లు ఉన్నారు ప్రాజ ప్రతినిధులు ఏమైనా మార్పులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు మొదటి వార్డులో అత్యధికంగా ఓట్లు ఉండగా రెండవ వార్డులో అతి తక్కువ ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- **ప్రజల భద్రతే ఆర్టీసీ భద్రత**
- **జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్, ప్రజా స్వరం :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. మెదక్ ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, స్కూల్‌కళాశాలలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరియు పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు అదనపు కలెక్టర్ సూచించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వివాహిత దారుణ హత్య

**తూప్రాన్, ప్రజాస్వరం :** వర్గల్ మండలం నాచారం శివారులోవివాహిత మహిళ హత్య సంఘటన స్థలానికి చేరుకొన్నా గజ్వేల్ రూరల్ సర్కిల్ సిఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలానికి ఇస్లాంపూర్ చెందిన జోడు నర్సిములు తండ్రి ఆంజనేయులు గారి కూతురు/ మృతురాలు మంతూర్ కల్పన భర్త గణేష్, వయసు 26 సం, కులం : ముదిరాజ్ ఆరు సం ల క్రితం కన్యారం గ్రామానికి చెందిన గణేష్ తో వివాహం జరిగింది. ఆరు నెలల క్రితం భర్త తో గొడవలు జరగడం వాళ్ళ అప్పటి నుండి కల్పన వాళ్ళ అమ్మ గారి ఇంటి వద్దనే ఉంటుంది. తేదీ 30.12.2026 నాడు సాయంత్రం 6 గంటలకి హెల్త్ చెక్ అప్ కోసం హైదరాబాద్ వెళ్తున్నాను అని చెప్పి ఇస్లాంపూర్ నుండి వెళ్ళింది. తేదీ 31/01.01.2026 నాడు అర్ధ రాత్రి సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడ చుట్టూ తాడు లేదా వైర్ తో గట్టిగ బిగించి చంపివేసి నాచారం గ్రామ శివారులో పడేసినట్లు కనబడుతుంది. ఇట్టి విషయం పై మృతురాలి తండ్రి జోడు నర్సిములు గారు ఇచ్చిన పిర్యాదు పై మర్డర్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాయపోల్ నూతన ఎంఈఓగా

# రాజగోపాల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ








**దౌల్తాబాద్, జనవరి0 1(ప్రజాస్వరం ) :**

రాయపోల్ మండల నూతన విద్యాశాఖ అధికారిగా శేగ్గారిగారి రాజా గోపాల్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గత ఎంఈఓగా విధులు నిర్వహించిన సత్యనారాయణరెడ్డి ఇటీవల పదవీ విరమణ పొందిన నేపథ్యంలో గురువారం రాయపోల్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో రాజగోపాల్‌రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ విద్యా విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉపాధ్యాయుల బాధ్యతాయుత పాత్ర, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో గుణాత్మక విద్య అందించడమే తన కార్యాచరణగా పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థుల హాజరు శాతం పెంపు, డ్రాప్‌అవుట్ తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఎంఈఓ నాయకత్వంలో రాయపోల్ మండల విద్య రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మేరీ నిర్మల, గోవర్ధన్, రాజ్‌కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

---

# సీఎంను కలిసిన నీలం మధు

**పటాన్ చెరు (ప్రజా స్వరం) :**



2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ నీలం మధు ముదిరాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ప్రాంతంలో రెండు జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాలు, రెండు నూతన పోలీస్ స్టేషన్ల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో డివిజన్ల అభివృద్ధికి, నూతన మున్సిపాలిటీలకు తగిన నిధులు మంజూరు చేయాలని సీఎంను విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా కష్టపడి పని చేయాలని నీలం మధుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దీనికి స్పందించిన నీలం మధు, మెదక్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తామని సీఎంకు హామీ ఇచ్చారు.

---



# మంత్రిని కలిసిన కటా శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, ప్రజా స్వరం :**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యం మరింత మెరుగుపడాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంత్రి దామోదర రాజనర్సింహ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# ముత్యంరెడ్డి సేవలు చిరస్మరణీయం

**దౌల్తాబాద్, ప్రజాస్వరం :**



దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా, జీవితాంతం ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందిన దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ముత్యం రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తప్పటి సుధాకర్ మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త స్థాయి నుంచి మంత్రివర్గ స్థాయికి ఎదిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు చెరుకు ముత్యం రెడ్డి అని కొనియాడారు. రైతుల సమస్యలు, పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరకాలం గుర్తుండిపోతుందన్నారు. రాజకీయాల్లో విలువలు, నైతికతకు ప్రతీకగా నిలిచిన వ్యక్తి ముత్యం రెడ్డి అని పేర్కొన్నారు. నేటి తరం నాయకులు ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది ప్రజల కోసం నిజాయితీగా పనిచేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, సత్తుగారి యాదవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామి, పాల రామా గౌడ్, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, బాకీ మల్లేశం, ఉషనగళ్ళ స్వామి, నీరుడి నర్సింలు, యూసుఫ్, జానీ గౌడ్, యాదిరెడ్డి, నర్సింగ రావు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

---

## మాజీ మంత్రి హరీశ్ రావును

# కలిసిన పృథ్వీ రాజ్

**పటాన్ చెరు (ప్రజా స్వరం) :**

హరీష్ రావును కలిసిన మాద్రి పృథ్వీరాజ్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఆశయాలు, నాయకత్వాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు పటాన్‌చెరు నియోజకవర్గంలో సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తూ, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కృషిని మరింత పెంచుతామని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని, ప్రజలకు మంచి భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించారు.





# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక పటాన్ చెరు

## ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, ప్రజాస్వరం :** గంగా జమున తెహజీబ్ సంస్కృతికి పటాన్చెరువు పట్టణం ప్రతీక అని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గాలో ఏర్పాటు చేసిన ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటేష్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, వాజిద్ అలీ, హమీద్, అజ్మత్, మొయిన్, షకీల్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# హరీశ్‌రావుని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**పటాన్‌చెరు, జనవరి 01 (ప్రజా స్వరం) :** కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావును పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సోమిరెడ్డి, బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న హరీష్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ఎదగాలని, తెలంగాణ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# గణేష్ గడ్డ ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూజలు

**పటాన్‌చెరు, జనవరి 01 (ప్రజా స్వరం) :** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో ఉన్న గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని ఆవిష్కరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999